


2లో

# అధ్వాన్నంగా ఆర్టీసీ బస్టాండ్..!

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 19 శనివారం సంపుటి : 28 సంచిక : 249




# వాగు పోరంబోకు ను వదలని అక్రమార్కులు

## - అధికారం మాటున పచ్చ చొక్కాల అరాచకం



అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 18): నిన్న మొన్నటి వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అరాచకాల పై, భూ భాగోతాలపై తెలుగు తమ్ముళ్లు ఒంటి కాలి మీద లేచారు. అధికారం మార్పిడి జరిగింది, అనేక ఉద్యమాలు చేసి భూ బకాసురులపై దుమ్మెత్తి పోసిన టిడిపి, అధికారంలో కి వచ్చింది. వచ్చీ రాగానే పాత రోజులు మరిచి పోయి ఎంచక్కా భూ ఆక్రమణలపై దృష్టి సారించారు. గత ప్రభుత్వం పై దుమ్మెత్తి పోసిన నాయకులే నేడు భూ ఆక్రమాలకు పాల్పడుతూ మేము కూడా తక్కువ తినలేదు అంటూ ప్రభుత్వ భూములను కబ్జా చేయడమే పనిగా పెట్టుకున్నారు. మార్కాపురం మండలం పెద్ద నాగులవరం లో ఓ ప్రబుద్ధుడు ఏకంగా వాగు పోరంబోకు పై కన్నేశాడు. అడిగే వారు లేదు కదా అని ఇష్టారీతిన భూమి తన సొంతం చేసుకున్నాడు. అధికార పార్టీ అండగా,పచ్చ చొక్కా నాయకులు చేసిన పని ప్రస్తుతం మండలంలో హాట్ టాపిక్ గా మారింది. గత ప్రభుత్వంలో భూ బకాసురుల పై దండయాత్ర చేసిన టిడిపి నాయకులు,ఇప్పుడు ఏం మాట్లాడుతారు అంటూ వైకాపాకు చెందిన కొందరు నాయకులు ప్రశ్నిస్తున్నారు.పెద్ద నాగులవరం లోని సర్వే నెంబర్ 173/1 లో ఉన్న 12.70 ఎకరాల భూమి అన్యాక్రాంతమైంది. గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కొందరు దీనిపై దృష్టి పెట్టారు. అదను చూసి ఆ భూమిని తమ సొంతం చేసుకున్నారు. అంతే ప్లాట్లుగా మార్చి అమ్మి సొమ్ము చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ 2లో

# రోగాలకు చిరునామాగా నల్లబండ బజార్



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 18): నగర పంచాయతీలోని నల్లబండ వీధిలో గల సగిలేరు సప్లై చానల్ కాలువ నందు పూడికను సుమారు 10 సంవత్సరములక్రితం తీశారు.అప్పటి నుండి ఏ ప్రభుత్వం గాని ఈ సప్లై చానల్ నందు పూడికను తీయడానికి దృష్టి సాధించలేదు.ప్రస్తుతం కొలువు తీరిన నూతన ప్రభుత్వందీనిపై దృష్టి పెట్టడంతో 2024 2లో

# అధైర్యపడవద్దు అండగా ఉంటా - ఎమ్మెల్యే తాటిపర్తి చంద్ర శేఖర్



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 18): తనను ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు అనునిత్యం అండగా ఉంటానని భవిష్యత్తు మనదేనని ఏఒక్కరు అధైర్యపడవలసిన అగత్యం లేదని యర్రగొండ పాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో శుక్రవారం నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితి తనకు అవగతమవుతుంది అన్నారు.రాజకీయచరిత్రలో ఏనాడు లేనివిధంగా కూటమి ప్రభుత్వం వైకాపా శ్రేణులపై దాడులు నిర్వహించడమే కాక అడ్డగోలు కేసులు సైతం నమోదు చేస్తున్నారని విమర్శించారు. తెదేపా శ్రేణులకు ఒక రీతి, వైకాపా కార్యకర్తలకు మరొక రీతి అన్న చందంగా అధికారులు సైతం ప్రవర్తిస్తున్నారని, పద్ధతులు మంచివి కాదని ఆయన అన్నారు.నాలుగు రోజుల క్రితం రేషన్ దుకాణాలపై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించాలని న్యాయబద్ధంగా ఆ డీలర్ సక్రమంగానే రేషన్ తమ గృహంలో ఉంచగా అధికారులు దాడులు చేసి ఆడీలర్లపై కేసులు నమోదు చేసి ఉన్నారని అన్నారు. న్యాయబద్ధంగా ఉన్న రేషన్ మీద ఎందుకు కేసు నమోదు చేశారని ప్రశ్నించగా పై స్థాయి నుండి తమకు ఒత్తిడి అధికంగా ఉందని అందుకే కేసులు నమోదు చేశామంటూ చెప్పటం నిజంగా నియోజకవర్గంలో అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు.గత కొద్ది రోజుల క్రితం ఉపాధి హామీ పథకంలో మిల్లంపల్లి పంచాయతీలో సాధారణ రైతాంగం మొక్కలకు దరఖాస్తు చేసుకుంటే వీరు మనవారు కాదు వారికి పనులు చేయవద్దంటూ నాయకులు చెప్పడం నిజంగా సిగ్గుచేటని ఆయన అన్నారు.ఏ ప్రభుత్వమైనా ప్రజలకు మేలు చేకూర్చే విధంగా బాధ్యతలు 2లో

## అధ్వాన్నంగా ఆర్టీసీ బస్టాండ్..!

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,దోర్నాల(అక్టోబర్ 18)బీ శ్రీశైలం, కర్నూలు, విజయవాడ వంటి ప్రధాన ప్రాంతాలకు వెళ్లే జంక్షన్ పాయింట్ అది. ముఖ్యంగా శ్రీశైలం వెళ్లే ఆంధ్ర ప్రాంత ప్రయాణికులు ఈ మార్గం నుండే వెళ్లాలి. శ్రీశైలం ముఖ ద్వారం గా గుర్తింపు పొందిన దోర్నాల పట్టణం. ఇక్కడి బస్టాండు ప్రయాణికులకు కాస్త అనుకూలంగా ఉంటుందనుకుంటే, అత్యంత అధ్వాన్నంగా తయారయింది. ఎండకు, వానకు ప్రయాణికులు ఇబ్బంది పడకుండా దాతలు సమకూర్చిన షెడ్డు మాత్రం కాస్త ఊరట ఇస్తుంది. బస్సులు నిలబడే ప్రాంతం గుంతల మయం కావడంతో, వర్షాల కారణంగా మడుగులా కనిపిస్తుంది. ఆర్టీసీ అధికారులు ఆదాయాల పై దృష్టి పెట్టడమే తప్పా ప్రయాణికులకు సౌకర్యం కల్పించాల్సిన బాధ్యతను పూర్తిగా మరిచిపోయారు. నాలుగు ట్రక్కుల మొరస పోసి ఆ గుంతలు పూడిస్తే కాస్తా కంటికి ఇంపుగా ఉండేదేమో? అయితే ఆదాయాలు ఎలా వస్తాయి అని ఆలోచించే అధికారులు ఇలాంటి చిన్నచిన్న పనులు చేసి ప్రయాణికులకు కాస్త ఊరటనిద్దామని ఆలోచన పూర్తిగా మరిచిపోయారు. అందుకే దోర్నాల బస్టాండు సొగసు చూడతరమాఅనే విధంగా తయారయింది. ఇప్పటికైనా మార్కాపురం ఆర్టీసీ డిపో మేనేజర్, ఇతర అధికారులు దోర్నాల బస్ స్టాండ్ వద్ద మైదానాన్ని చదును చేపించి గోతులు పూడ్చి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూస్తారని ఆశిద్దాం.

## వాగు పోరంబోకు ను వదలని అక్రమార్కులు

మొదటి పేజీ తరువాయి

చేయడం కుదరక పోవడంతో, ఖరారుల ద్వారా ప్లాట్లు విక్రయించి డబ్బులు దండుకున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన భూ ఆక్రమణలు యదేచ్ఛగా ఇప్పుడు కూడా కొనసాగుతూ ఉండడం గమనించాల్సిన విషయం. కాకుంటే నాయకులు మారారు, పార్టీ రంగులు మారాయి. అంతకు తప్ప మొత్తం సేమ్ టు సేమ్ అంటున్నారు జనం. మరి అధికార టిడిపి నాయకులు ఆ మచ్చలు కడిగేసుకుంటారా ? అదేదో మరక మంచిదే అని సర్దుకు పోతారా? ముందు ముందు గాని తెలియదు. ఒక్క పెద్ద నాగులవరమే కాదు, మార్కాపురం మండలంలోని పలు ప్రాంతాల్లో పచ్చ చొక్కాలు వీరంగం చేస్తున్నారు. ఇటీవల కాలంలో మండలంలోనిగజ్జలకొండలో కూడా ఇదే రకమైన భూ ఆక్రమణ దందా వెలుగులోకి వచ్చింది.తవ్వుకుంటూ పోతే మండలంలోని ప్రతి గ్రామంలో కూడా ఇలాంటి పరిస్థితి కనిపిస్తుంది.మరి దీన్ని ముఖ్య నాయకులు నియంత్రిస్తారా? లేదా చోద్యం చూస్తారా? అనేది వేచి చూడాల్సిందే.

### మౌనం దాల్చిన రెవెన్యూ అధికారులు ...

మార్కాపురం మండలంలో రెవెన్యూ అధికారులు భూ ఆక్రమణలపై ఏ మాత్రం దృష్టి సారించడం లేదు. వాగు పోరంబోకులు, కొండ పోరంబోకులు కబ్జాలకు గురవుతున్నా ఏమాత్రం పట్టించుకోకుండా జి హుజూర్ అంటూ తలాడిస్తూ సర్దుకు పోతున్నారు. రెవెన్యూ అధికారులు, ఇతర శాఖల అధికారుల అలసత్వం, చేతగాని తనం వల్ల ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయి. వాగులు, వంకలు అడ్రస్ లేకుండా పోతున్నాయి. గ్రామకంఠం లోని ప్రాధాన్యత గల భూములు కూడా ఈ అక్రమార్కుల బారిన పడుతున్నాయి.

## ఇళ్ళ నడుమ మద్యం షాపు వద్దు



- ఆందోళన చేపట్టిన జనం

అగ్ని న్యూస్,తర్లుపాడు(అక్టోబర్ 18): మండల కేంద్రం తర్లుపాడు లోని బీసీ కాలనీ లో వైన్ షాపు ప్రారంభించారు. తమ ఇళ్ల మధ్య వైన్ షాప్ వద్దంటూ మద్యం అమ్మకాలను కాలనీ మహిళలు అడ్డుకున్నారు. ఇళ్ళ నడుమ మద్యం షాపు ఉండటం వల్ల మందు బాబుల ఆగడాలు ఎక్కువ అవుతాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## అధైర్యపడవద్దు అండగా ఉంటా

మొదటి పేజీ తరువాయి

నిర్వహించాలని అలా కాక ప్రతి పనికి పార్టీ రంగులు అద్దడమేకాక ప్రజలను ఇబ్బందులకు గురి చేయటం రాజకీయమా అంటూ ఆయన ప్రశ్నించారు.గతంలో సైతం పెద్దపెద్ద నాయకులు రాజకీయాలు చేశారని అవి కూడా ప్రజలకు అనుగుణంగానే చేశారని కానీ కేవలం నియోజక వర్గంలో రాజకీయం ముదుపులు ఇస్తేనే పనులు చేస్తామంటూ బహిరంగగానే పనులు చేయటం ఈ ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు. పేదల పైన కూటమి ప్రభుత్వ పెత్తనం ఏమిటో ఇప్పటికి ప్రజలకు అర్థం కావడం లేదు అన్నారు. 120 రోజులలోనే ఈ ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ముఖ్యంగా నియోజకవర్గంలో పెదవి విరుస్తున్నారని ఆయన విమర్శించారు. నాయకుడనే వారు ప్రతి ఒక్కరికి మేలు చేకూర్చే విధంగా బాధ్యతలు నిర్వహించాలని అలా కాక మీరు మనవారుకాదు వారు మనకు ముదుపులు చెల్లించలేదు అంటూ దళారీ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని ప్రజలను ఇబ్బందులకు గురి చేయటం సమంజసం కాదని ఆయన తెలిపారు. ఇప్పటికైనా నియోజకవర్గంలో న్యాయబద్ధంగా అధికారులు అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చాలని అలా కాకుంటే భవిష్యత్తులో నాయకులను నమ్మి బాధ్యతలు నిర్వహిస్తే ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు వైకాపా శ్రేణులు నియోజకవర్గంలో నెలకొని ఉన్న సమస్యలను శాసనసభ్యులకు వివరించారు. త్వరలోనే ప్రతి సమస్యకు పరిష్కార మార్గం చూపుతానని అధైర్య పడవలసిన అగత్యం లేదని మీకు అండగా శాసనసభ్యులుగా తాటిపర్తి ఉన్నారని ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కొప్పుర్తి చినఓబుల రెడ్డి, నాయకులు ముసలారెడ్డి లతో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోగాలకు చిరునామాగా నల్లబండ బజార్

మొదటి పేజీ తరువాయి

సెప్టెంబర్ 28 వ తేదిన కాలువ నందు పూడికను తీసి రోడ్డుపై వేశారు. అప్పటి నుండి ఈ రోజు వరకు తీసిన పూడికలు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించలేదు .సరి కదా, ఒక్క రోజు కూడా బ్లీచింగ్ పౌడర్ వేసిన పాపాన పోలేదు. అంతే కాకుండా ప్రతిరోజు ఇదే మార్గంలో సుమారు 35 మంది పిల్లలు పాఠశాలలకు వెళ్తూ ఉంటారు. పూడికను రోడ్డు మీద వేసినందున పిల్లలు చుట్టూ తిరిగి వెళ్ళవలసిన పరిస్థితి దాపురించిందని ప్రజలు వాపోతున్నారు. గత 4 రోజులుగా కురుస్తున్న వర్షాలతో రోడ్డు మొత్తం బురద మయంగా మారి దుర్వాసన వెదజల్లుతూ పాఠశాలలకు వెళ్ళే చిన్న పిల్లలు, కాలని వాసులు తీవ్ర ఇబ్బందులకుగురి అవుతున్నారు. గత 10 సంవత్సరముల నుంచి అభివృద్ధికి నోచుకోని కాలువ పూడిక తీసినందుకు సంతోషపడిన కాలనీ వాసులు, పూడిక తీసిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించనందున తీవ్ర అనారోగ్యానికి గురి అవుతున్నామని, పిల్లలు జ్వరాల బారిన పడుతున్నట్లు కాలనీ ప్రజలు వాపోతున్నారు.దీనికి ప్రధాన కారణం గిద్దలూరు నగర పంచాయతీలోని నల్లబండ వీధిలో సరైన సైడు డ్రైనేజ్ కాలువలు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా నగర పంచాయతీ శానిటేషన్ సిబ్బంది స్పందించి సదరు పూడిక తీసిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలని, మా పిల్లలు జ్వరాల బారిన పడకుండా బ్లీచింగ్ పౌడర్ వేయాలని ప్రజలు కోరుతున్నారు.



## ప్రమాదపు గుంత.. ఏమరు పాటు లో ఉంటే తంటా..!!

అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 18) : పట్టణంలోని అప్సర బార్ ఎదురుగా ప్రధాన రహదారిపై అడుగు వెడల్పు, దాదాపు అడుగు లోతు తో ఒక గోతి ఏర్పడింది. ఆర్టీసి బస్టాండ్ నుండి దోర్నాల బస్టాండ్ వైపు వెళ్లే వాహనాలు ఈ రహదారి నుండి వెళుతుంటాయి. ఈ గుంతలో చిన్న చిన్న వాహనాలు పడి ఇబ్బందులు పడ్డ సందర్భాలు అనేకం ఉన్నాయి. చిన్నపాటి మరమ్మతులతో ఆ గుంత పూడ్చే అవకాశం ఉన్నప్పటికీ, ఆర్ అండ్ బి అధికారులు ఏమాత్రం స్పందించడం లేదు. దీంతో చిన్న చిన్న కార్లు, ఆటోలు, బైకులు ఈ గుంతలో పడి ఇబ్బందులు పడ్డ సందర్భాలు జనం చూస్తూ ఉన్నారు. ఇటీవల కాలంలో రెండు మూడు సార్లు బైక్ లు ప్రమాదానికి గురయ్యాయి.ఐనా అధికారులకు మాత్రం స్పందన రావడం లేదు. తాజాగా కురుస్తున్న వర్షాలతో గుంత పూడి పోవడంతో కొత్తగా ఈ మార్గంలో వచ్చేవారు అక్కడ గుంత ఉందని తెలియక కారును తీసుకెళ్లి గుంతలో దించిన సందర్భాలు కూడా ఉన్నాయి. నిత్యం పోలీస్ అధికారులు ఈ దారినే ప్రయాణిస్తుంటారు. నాలుగు రాళ్లు వేసి చిప్స్ పోస్తే ఆ గుంత పూడ్చే అవకాశం ఉంది. అయితేమట్టి పోసి గుంత పూడ్చామంటూ బిల్లులు పెట్టుకోవడం, వర్షానికి ఆ మట్టి కొట్టుకుపోవడం సాధారణంగా మారింది.ఇప్పటికైనా అధికారులు ఆ గుంతలో నాలుగు రాళ్ళు వేసి చిప్స్ పోస్తే వాహన చోదకులు సంతోషిస్తారనే విషయం గుర్తించాలి.

## వర్షపు నీరు..వదలక బేజారిక...!



అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 18) : మార్కాపురం పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో వర్షపు నీరు డ్రైనేజీ కాలువల్లో కి పోలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో రోడ్డు పైనే నీరు నిలువ ఉండిపోయింది. వాహన చోదకులు, పాదచారులు ఈ నీటిలో నడిచేటప్పుడు జారి. పడుతున్న సందర్భాలు కనిపిస్తున్నాయి. దోర్నాల బస్టాండ్ కు సమీపంలో పాత వెంకటరమణ హోటల్ దగ్గర అర అడుగు మేర నీళ్లు నిలబడడం గమనించాల్సిన విషయం. అలానే రీడింగ్ రూమ్ ఎదురుగా పార్కు కు ఆనుకుని ఉన్న షాపుల ముందు నీరు గత కొన్ని రోజులుగా నిలువ ఉండిపోయింది. ఇలా అనేక ప్రాంతాల్లో నీరు రోడ్డు నుండి డ్రైనేజీ కాలువలోకి వెళ్లలేని దుస్థితి. దీంతో నీరు అక్కడే నిలబడడం తో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. నడిచేవారు ఈ ప్రాంతాల్లో జారి పడుతున్న సందర్భాలు కనిపిస్తున్నాయి. పురపాలక శాఖ అధికారులు, డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించకపోవడమే దీనికి కారణమని జనాలు ఆరోపిస్తున్నారు. కాలువల సక్రమంగా ప్రవహించక పోవడంతో నీరు అలానే నిలబడి పోతుందంటు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి అక్కడ డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా అమలు చేయాలని జనం కోరుకుంటున్నారు.

## నల్ల రిబ్బన్ల తో ఇంజనీరింగ్ కార్మికుల నిరసన



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 18): మున్సిపాలిటీ వద్ద నాలుగవ రోజు సమ్మె లో భాగంగా ఇంజనీరింగ్ కార్మికులు మూతికి నల్ల రిబ్బన్లు కట్టుకొని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.గత కొన్ని సంవత్సరాల నుండి పనిచేస్తున్న 21 మంది ఇంజనీరింగ్, కాంట్రాక్ట్ కార్మికులను మున్సిపల్ అధికారులు తొలగించడాన్ని కార్మికులు వ్యతిరేకంగా సమ్మె చేస్తున్నారు.

## అడుగు తీసి అడుగు వేయాలంటే కష్టమే!



### - గ్రామాల్లో అధ్వానంగా రహదారులు.. మురుగు కాలువలు..!!

అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 18) : గ్రామాల్లో రహదారులు, మురుగు కాలువలు అధ్వాన్నంగా తయారయ్యాయి .మురుగు కాలువలు శుభ్రంగా తీయక పోవడంతో, మురుగునీరు రోడ్లపై వచ్చి పేరుకు పోతుంది. ఇక వర్షాలు పడ్డ సందర్భంలో మురుగు నీరు, వర్షపు నీరు కలిసిపోయి రోడ్ల మీద ప్రవహిస్తుంది.దీంతో వాహన చోదకులు, పాదచారులు నానా అగచాట్లు పడుతున్నారు. మండలంలోని మాల్యవంతునిపాడు గ్రామం లో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఈ ఫోటో అద్దం పడుతుంది. ఈ గ్రామం నుంచి మిట్టమీదపల్లెకు వెళ్లే దారి ఇంత అధ్వాన్నంగా కనిపిస్తుంది. మార్కాపురం మండల అధికారులు మరి దీన్ని ఎలా రిసీవ్ చేసుకుంటారో గమనించాలి. గ్రామాల్లో పశువుల కోసం వెళ్లే వారు, పొలానికి వెళ్లేవారు కాలు తీసి కాలు పెట్టాలంటే నరకం కనిపిస్తుంది. అడుగు జారితే ఎక్కడ కింద పడతామో అంటూ ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఇక్కడ మనం చూడొచ్చు. గత ప్రభుత్వంలో పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పారిశుధ్యం పరిస్థితి పై సారించాలని ప్రత్యేకంగా కార్యక్రమాలు చేపట్టారు. అయితే ఇప్పుడు అలాంటి ఆదేశాలు లేకపోవడం, పంచాయతీ కార్యదర్శులు మురుగు కాల్వల వ్యవస్థపై ఏమాత్రం దృష్టి సారించక పోవడంతో కాలువల్లో ప్రవహించాల్సిన మురుగు రోడ్లపై ప్రవహిస్తూ గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా తయారు చేసింది. ఇప్పటికైనా అధికారులు గ్రామాల్లో మురుగు కాలువల వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి - సిపిఎం




అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 18): కూటమి ప్రభుత్వం విద్యుత్ సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని కోరుతూ సిపిఎం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. పెంచిన విద్యుత్ ధరలకు వ్యతిరేకంగా పట్టణంలోని ఉప విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## విద్యుత్ చార్జీలను తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన




అగ్నిన్యూస్,మార్కాపురం(అక్టోబర్18): సర్దుబాటు చార్జీలను, ట్రూ ఆఫ్ సర్దుబాటు చార్జీలను, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని ఎలక్ట్రికల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయం వద్ద శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుమ్మా బాలనాగయ్య మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం గత ప్రభుత్వము పెంచినటువంటి విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, 2023 24 సంవత్సరం సర్దుబాటు చార్జీలను వసూలు చేయాలనేటువంటి విధానాన్ని మానుకోవాలని, సుమారు 11 వేల కోట్ల రూపాయలు సర్దుబాటు పేరుతో ప్రజలపై భారాలు మోపెటటువంటి విధానాన్ని విరమించు కోవాలని, పెంచిన విద్యుత్ చార్జీలను, సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని,ట్రూ ఆఫ్ చార్జీలను ఆపివేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టాలనే ఆలోచన విధానాన్ని మానుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జవ్వాజి రాజు, షేక్ నన్నేసా, పిట్ల లక్ష్మయ్య, జే నాగరాజు, జి విక్టర్ , లోకేష్, మల్లికార్జున రావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా పల్లె పండుగ వారోత్సవాలు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 18): పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు పుల్లలచెరువు మండలం చెన్నంపల్లి, చాపలమడుగు, కొత్తూరు, నాయుడుపాలెం, కవలకుంట్ల, గంగవరం, కొమరోలు, పుల్లలచెరువు గ్రావాలలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ రావు, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి కాకర్ల కోటయ్య, టీడీపీ కూటమి నాయకులు కలిసి శంకుస్థాపన చేశారు.నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గ్రామ స్థాయిలో తీసుకున్న తీర్మానాలతో ఈ పనులను ప్రారంభించినట్లు వారు తెలిపారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలో మరిన్ని రోడ్లను వేసి ప్రజల సౌకర్యార్థం రోడ్ల సమస్య లేకుండా కూటమి ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పయ్యావుల కేశవ్, సుబ్బయ్య
కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



అగ్నిన్యూస్,గిద్దలూరు(అక్టోబర్18): పట్టణంలోని కోటగడ్డ సచివాలయ పరిధిలో శుక్రవారం రోజు ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరోగ్య కార్యదర్శి భాషాభి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమైందని చేతులను కూడా ప్రతిరోజు సబ్బుతో కడగాలని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచరాదని నీరు నిల్వ ఉండే వాటిపై, ట్యాంకుల పైన మూతలు బిగించాలని నీటిలో లార్వా ఉత్పత్తి కాకుండా చూసుకోవాలని ప్రతి ఒక్కరు కచ్చితంగా దోమతెరలు వాడాలని ఏమైనా జ్వరాలు సంభవిస్తే వెంటనే ఆశా వర్కర్లను గాని సంబంధిత ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లను సంప్రదించి తగిన వైద్యం తీసుకోవాలని సూచన సలహాలు అందించారు.



## రైలు కింద పడి ప్రేమ జంట ఆత్మహత్య



(అగ్ని ప్రతినిధి,ఇుంటూరు)ఇుంటూరు జిల్లాలో ప్రేమజంట బలవన్మరణానికి పాల్పడింది. యువతి, యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. పెదకాకాని వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. మృతులను దానబోయిన మహేశ్(22), నంద్రు శైలజ(21)గా ఇుర్తించారు. వివరాలిలా ఉన్నాయి. పెదకాకాని గ్రామానికి చెందిన మహేశ్, నందిగామ మండలం రుద్రవరానికి చెందిన శైలు ఇుత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. డిప్లొమా చదివిన మహేశ్.. రెండేళ్ల క్రితం హైదరాబాద్‌లో ఓ మొబైల్ స్టోర్‌లో పని చేశాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న శైలజతో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. ఇటీవలే ప్రేమ విషయం ఇరు కుటుంబాలకు తెలిసింది. 10 రోజుల క్రితం యువకుడి తల్లిదండ్రులు పెళ్లికి అంగీకరించారు. యువతి కుటుంబ సభ్యులు అభ్యంతరం తెలిపినట్లు సమాచారం. దసరా సమయంలో శైలు, మహేశ్ ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లిపోయారు. దీంతో యువతి కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం పెదకాకాని సమీపంలో రైల్వే ట్రాక్‌పై విగత జీవులుగా కనిపించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# ప్రతీ పాఠశాలలో డిస్ లెక్సియా నిరోధక చర్యలు చేపట్టాలి

## - యం ఈ ఓ లు ఆంజనేయులు, మల్లూ నాయక్

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(అక్టోబర్ 18): డిస్ లెక్సియా అనేది ఒక వ్యాధి కాదనీ విద్యార్ధికి నేర్చుకునే విషయంలో సంభవించే ఒక వైకల్యమనీ , కొన్ని ప్రత్యేక చర్యల ద్వారా ఆ లోపాన్ని తొలగించవచ్చని ఎంఈఓ ఆంజనేయులు అన్నారు. హెచ్ ఎం పిచ్చి రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మరో ఎంఈఓ మల్లూ నాయక్ తో కలిసి పాల్గొన్నారు. ఆంజనేయులు మాట్లాడుతూ ప్రధానంగా ,చదవటం, రాయటం వంటి అంశాలపై ఈ ప్రభావం పడుతుందనీ , సాధారణ వ్యక్తుల కంటే వీరు తీసిపోరనీ , సగటుకు మించిన ప్రజ్ఞను కలిగి వుంటారనీ , వారిని గుర్తించి తగు తర్ఫీదు నివ్వాలనీ తెలిపారు. ఇటువంటి విద్యార్ధులు సాధారణ ముద్రించబడిన పుస్తకాలు చదవటం , రాయటం వంటి విషయాలలో ఇబ్బందులు పడే అవకాశం వుంటుందని, ఇటువంటి వారికి ఆడియో విజువల్ పుస్తకాల ద్వారా బోధించటం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చన్నారు. విద్యార్ధులలో డిస్ లెక్సియా ఒకటే కాకుండా డిస్ గ్రాఫియా - రాయటంలో ఇబ్బందులు, డిస్ కాలిక్యులా - లెక్కలు చేయటంలో ఇబ్బందులు, డిస్ ఫేసియా- చెప్పినది అర్ధంచేసుకుని ప్రతిస్పందనలో దోషాలు ఇటువంటి ఇబ్బందులతో వున్నవారిని తోటి పిల్లలు ఎగతాళి చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆత్మస్థైర్యం పొంపొందేలా కౌన్సెలింగ్ ఇవ్వాలని తెలిపారు.యంఇఓ 2 శ్రీ మల్లూనాయక్ మాట్లాడుతూ పాఠశాలోని విద్యార్ధులంతా ఒకే తీరుతో , ఒకే ప్రజ్ఞ తో వుండరనీ , వారి వారి స్థాయి బట్టి బోధన జరపాల్సి ఉంటుంద న్నారు. ఎవరైనా చదవటం రాయటం వంటి సమస్యలు డిస్ లెక్సియా తో బాధ పడే వారికి మానసిక ధైర్యాన్నిచ్చి ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ టీ ఉపాధ్యాయులు సాధిక్, చెన్నకేశవులు, సురేష్ లు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో ఆవిరైన రైతు ఆశలు





## - బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

అగ్ని న్యూస్,పెద్దారవీడు (అక్టోబర్ 18): మండలం లోని శివాపురం గ్రామ రైతులు భూతల్లి నమ్ముకొని లక్షలు పెట్టుబడి పెడితే.. మరల వారి చేతికి రెండింతలు అందిస్తుంది అనే ఆశాభావంతో ఉంటారు. మరొక ఆలోచన లేకుండా లక్షల రూపాయలు అప్పు తీసుకొచ్చి పొలానికి పెట్టబడులు పెట్టి రేయింబవళ్లు తేడా లేకుండా పొలంలో చిగురిస్తున్న మొలకులను, పెరుగుతున్న పైరును చూసి రైతులు ఆనందిస్తారు. ఈ ఏడాది భూతల్లి మంచి దిగుబడిని ఇస్తుందని, తమను ఆనందంలో నింపుతుందని రైతులు ఆశతో ఉన్నారు. అయితే తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు వల్ల రైతు కుదేలయ్యాడు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెద్దారవీడు మండలం శివాపురం గ్రామానికి చెందిన నాగేశ్వరరావు అనే రైతు కౌలుకు తీసుకున్న ఐదు ఎకరాలు పొలంలో పత్తి, దానిమ్మ పంట నాశనమైందని, పత్తి పంట చేతికొస్తే తన అప్పులన్నీ తీరుతాయని ఆశతో ఎదురుచూస్తున్న తరుణంలో అధిక వర్షాలకు పంట చేజారి పోవడంతో సీన్ రివర్స్ అయి కుటుంబమంతా దుఃఖ సంద్రంలో మునిగి పోయిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి పొలంలో గల పత్తి పంటను కాపాడుకోవడానికి శతవిధాలా ప్రయత్నించినా వర్షం తాకిడికి పంట నీటిలో తడిసి కుళ్లిపోయిందని నాగేశ్వరరావు తెలిపారు. కళ్ళ ముందు చేతికొచ్చన పంట చేజారిపోవడంతో, పెట్టుబడులు కోసం చేసిన అప్పులను ఎలా తీర్చాలో తెలియక యువ రైతు కన్నీరు మున్నీరవుతున్నాడు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంట నష్ట పరిహారాన్ని చెల్లించాలని గ్రామ రైతులు, ప్రజలు కోరుతున్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న కానల వాగు



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 18): మండలం లోని కొట్టాలపల్లి గ్రామానికి సమీపంలోని మార్కాపురం- కంభం రహదారిలో కానాల వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వాగులోని నీరు వేములకోట చెరువుకు భారీగా చేరుతున్నాయి.

# రైతన్నకు నష్టాన్ని మిగిల్చిన తుఫాను





అగ్ని న్యూస్,తర్లుపాడు (అక్టోబర్ 18): మండలం లోని చెన్నారెడ్డి పల్లి, తర్లుపాడు, గంగుపల్లి, మీర్జేపేట, సీతానాగుల వరం మండలం లోని అన్ని గ్రామ రైతులు భూతల్లి నమ్ముకొని లక్షలు పెట్టుబడి పెడితే.. మరల వారి చేతికి రెండింతలుగా అందిస్తుంది అనే ఆశాభావంతో ఉంటారు.మరొక ఆలోచన లేకుండా లక్షల రూపాయలు అప్పు తీసుకొచ్చి పొలానికి పెట్టబడులు పెట్టి రేయింబవళ్లు తేడా లేకుండా పొలంలో చిగురిస్తున్న మొక్కలను , పెరుగుతున్న పైరును చూసి రైతులు ఆనందిస్తారు. ఈ ఏడాది భూతల్లి మంచి దిగుబడిని ఇస్తుందని, తమను ఆనందంలో నింపుతుందని రైతులు ఆశతో ఉన్నారు. అయితే తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు వల్ల రైతు కుదేలయ్యాడు. గత అయిదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తర్లుపాడు మండలం తర్లుపాడు గ్రామానికి చెందిన భవనం శ్రీనివాసరెడ్డి అనే రైతు కౌలుకు తీసుకున్న ఐదు ఎకరాలు పొలంలో మిరప , పంట నాశనమైంది. పత్తి పంట చేతికొస్తే తన అప్పులన్నీ తీరుతాయని ఆశతో ఎదురుచూస్తున్న తరుణంలో అధిక వర్షాలకు పంట చేజారి పోవడంతో సీన్ రివర్స్ అయి కుటుంబమంతా దుఃఖ సంద్రంలో మునిగి పోయిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి పొలంలో గల మిరప పంటను కాపాడు కోవడానికి శతవిధాలా ప్రయత్నించినా వర్షం తాకిడికి పంట నీటిలో తడిసి కుళ్లిపోయిందని భవనం శ్రీనివాసరెడ్డి తెలిపారు. కళ్ళ ముందు చేతికొచ్చిన పంట చేజారిపోవడంతో, పెట్టుబడులు కోసం చేసిన అప్పులను ఎలా తీర్చాలో తెలియక యువ రైతు కన్నీరు మున్నీరవుతున్నాడు. మండలంలో మిర్చి పొగాకు, కంది పంట సాగు చేసిన రైతన్నలు పెట్టుబడుల కోసం అప్పులు చేసి భూతల్లిని కౌలుకు తీసుకోని సాగు చేస్తున్న రైతులు పంట నీట మునిగి అపార నష్టం వాటిల్లిందని మండలం లో నష్టపోయిన రైతన్నలకు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంట నష్ట పరిహారాన్ని చెల్లించాలని గ్రామ రైతులు, ప్రజలు కోరుతున్నారు.

## కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 18): రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుదీర్ఘకాలంగా గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లను వారి సర్వీస్ ను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రాష్ట్ర అసోసియేషన్ పిలుపుమేరకు అందరూ క్లాసులకు పసుపు రిబ్బన్లు ధరించి విధులకు హాజరై,అనంతరం గత ప్రభుత్వం జీవో నెంబర్ 114 ప్రకారం కాంట్రాక్ట్ లెక్చరర్స్ అందర్నీ క్రమబద్ధీకరిస్తామని చెప్పి కాలయాపన చేసిందని తెలియజేశారు. ప్రస్తుత ప్రభుత్వం తమను రెగ్యులర్ చేసి రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వానికి విన్నవించు కున్నారు.దీనిలో భాగంగా ఎర్రగొండపాలెం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు కాలేజీ వద్ద నిరసన చేపట్టారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, కే ప్రతాప్ కుమార్, జ్యోతి ప్రియాంక, శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మాధవి, అధ్యాపకులు పాల్గొన్నారు.




## రాచర్ల మండలం లో పొలం పిలుస్తుంది గ్రామ సభ

అగ్ని న్యూస్, గిద్దలూరు (అక్టోబర్ 18):రాచర్ల మండలం అనుముల వీడు, గుడిమెట్ట గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి షేక్. అబ్దుల్ రఫీక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామంలో సాగు చేసిన కంది, ప్రత్తి, వరి పంటలను సందర్శించి, వాటిలో గల తగుళ్లు, పురుగుల యొక్క సమగ్ర యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు వివరించడం జరిగింది. అనంతరం గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈ గ్రామ సభలో మండల వ్యవసాయ అధికారి షేక్. అబ్దుల్ రఫీక్ మాట్లాడుతూ రబీ సీజన్లో పప్పు శనగ వేసేటువంటి రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు, పప్పు శనగ కిలో విత్తనానికి టేబ్యూకొనజోల్ 54% డబ్ల్యూ.డబ్ల్యూ. ఎఫ్. ఎస్. 0.4 ఎంఎల్ లేదా టేబ్యూకొనజోల్ 15% మరియు జైనేబ్ 57% డబ్ల్యూ.డి. జి. 0.4 గ్రాములు కలిపి విత్తుకోవడం ద్వారా వేరు కుళ్ళు మరియు ఎండుతెగులు ఆశించకుండా చేయవచ్చునని తెలిపారు అలాగే శనగ పంట సమగ్ర యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు వివరించడం జరిగింది, అనంతరం పంట మార్పిడి మరియు అంతర పంటల యొక్క వలన కలుగు ఉపయోగాలను గురించి రైతులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామంలోని రైతులు పాల్గొనడం జరిగింది.



# మోకాలి లోతు నీటితో జగనన్న కాలనీ



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 18) : పట్టణంలో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో పెద్ద నాగుల వరం రోడ్డులో జగనన్న కాలనీ (టిడ్కో) మోకాళ్ళ లోతు నీరు చేరడంతో దీంతో ఇంట్లో నుంచి బయటకు రాలేని పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు. మెయిన్ రోడ్డు నుంచి కాలనీలో కి వెళ్లేందుకు రోడ్డు సదుపాయం లేదు. దీనికితోడు జగనన్న కాలనీలో మున్సిపల్ అధికారులు రోడ్లు డ్రైనేజీ కాలువలు నిర్మించక పోవడంతో వర్షం నీరు బయటకు పోయే మార్గం లేక కాలనీ లోనే వర్షపు నీరు ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా వర్షపు నీరు నుంచి విముక్తి కలిగించాలని అనేక సార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించినా ఫలితం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# పోలీసులకు శుభవార్త చెప్పిన డీజీపీ

(అగ్ని ప్రతినిధి,అమరావతి)

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీసులకు డీజీపీ ద్వారకా తిరుమలరావు శుభవార్త చెప్పారు.రాష్ట్రంలో ఉన్న పోలీసులకు రుణాలు, బీమా, పరిహారం అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. నిలిచిపోయిన గ్రూప్ ఇన్సూరెన్స్ ను కూడా పునరుద్ధరించామని, సర్వీస్ హెూంగార్డు మరణిస్తే పరిహారం అందిస్తామని అన్నారు. అలాగే ఈ నెల 21 నుంచి 31 వరకు పోలీసు సంస్మరణ దినోత్సవాలు నిర్వహిస్తామని, విధుల్లో అమరులైన పోలీసుల పేర్లన్నీ చదువుతామని డీజీపీ ద్వారకా తిరుమలరావు చెప్పారు.

# శ్రీశైలం ప్రాజెక్టుకు జలకళ..




(అగ్ని ప్రతినిధి, శ్రీశైలం)ఎగువన కురుస్తున్న వర్షాలకు శ్రీశైలం జలాశయానికి భారీ వరద నీరు వచ్చి చేరుకుంది. శుక్రవారం అక్టోబర్ 18 ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది.ఫస్ట్ గేటు పది అడుగులు మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అధికారులు ప్రాజెక్ట్ నిండా నీళ్లు గేట్లు ఎత్తడం తో దిగువున వస్తున్న నీళ్ల తో ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు కనుల విందు చేస్తుంది. శ్రీశైల జలాశయానికి వచ్చి చేరుతున్న వరద నీటితో ఇన్ ఫ్లో పెరిగింది. ప్రస్తుతం ఇన్ ఫ్లో 93 వేల270 క్యూసెక్కు లుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 884.50 అడుగుల చేరింది ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలుగా ప్రస్తుతం.212.9198 టీఎంసీలు నీటి నిల్వ ఉంది శ్రీశైలం ప్రాజెక్టు కుడి ఎడమ విద్యుత్ కేంద్రాలు రెండిటి లోనూ విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది. గేట్లు ద్వారా అవుట్ ఫ్లో 956 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.




తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS

# సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



## సిరి క్షేత్రం

లో పెట్టుబడి తో..

మీ పిల్లల భవిష్యత్తు కు
బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి

**+91 9111 822 822**

కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)